పేరిణీ నృత్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

యాదాద్రి ఆలయంలో
బచ్చన్నపేట విద్యార్థుల పేరిణీ నృత్యం

బచ్చన్నపేట, జూన్ 7 : మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పేరిణీ నృత్యాన్ని ప్రదర్శించారు. స్వామి వారి నిత్య నాట్య సంగీత కార్యక్రమంలో భాగంగా ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు. శ్రీ చంద్రకళా నిలయం గురువు సంతోష్ శిక్షణలో విద్యార్థులు పేరిణీ, ఆంధ్ర నాట్య ప్రదర్శనలు ఇచ్చారు. వీరి ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమదైన శైలిలో అబ్బురపర్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోచంపల్లి రశ్మిక, నిత్య, దీక్షిత, హరిణి, తల్లిదండ్రులు పోచంపల్లి రజిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

12న కొబ్బరికాయల విక్రయాలకు వేలం

బచ్చన్నపేట, జూన్ 7 : మండలంలోని కొడవటూరు శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయాలకు ఈ నెల 12న వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వామి వారి ప్రసాదం, లడ్డు, పులిహోర, ఫలహారం తయారు చేసుకునే హక్కు, తల నీలాల ప్రోగు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కులకు గాను వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఉదయం 11 గంటలకు వేలం పాటల్లో పాల్గొనవచ్చని ఆయన సూచించారు. ఆయన వెంట ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, ఆలయ సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి ఉన్నారు.

పింకేశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి
అదనపు కలెక్టర్‌కు టీపీటీఎఫ్ నాయకుల వినతి

జనగామ చౌరస్తా, జూన్ 7 : ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నాయకులు కోరారు. ఈ మేరకు టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం 6 నుంచి 14 ఏళ్లలోపు బాలబాలికలకు పాఠశాలలను అందుబాటులో ఉంచేలా జిల్లాలో పలు కారణాలతో మూసేసిన 58 పాఠశాలలను తెరిపించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణతో ఖాళీ అయిన స్థానాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మయ్య, రాజు, నాయకులు వజ్రయ్య, శ్రీహరి, మధుసూదన్ పాల్గొన్నారు.

డీసీఎం నుంచి గోవులను దించిన గోరక్షదళ్ సభ్యులతో పోలీసులు

అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు : ఎస్సై

పాలకుర్తి, జూన్7: అక్రమంగా గోవులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై సాయి ప్రసన్నకుమార్ హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా కురవి నుంచి పాలకుర్తి మీదుగా హైదరాబాద్‌కు డీసీఎంలో 11 దూడలను తరలిస్తుండగా శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, గోరక్షదళ్ సభ్యులు కలిసి అడ్డుకున్నారు. గోవులను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశామని, నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం దేవగిరి రమేశ్‌శర్మ గోశాలకు గోవులను తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★Wanted Experience (M&F) Local & Kerala Teachers for Primary Hindi, English higher section Hindi Good Salary for fluent English, ELOHIM SCHOOL, Kommala, Wgl. 9390112329, 7702026999.
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

ఇసుక మేటలను తొలగిస్తున్నాం..
నీటిపారుదల ఈఈ ప్రవీణ్

దేవరుప్పుల, జూన్ 7: చెక్‌డ్యాములో పేరుకుపోయిన ఇసుకను తొలగించేందుకే అనుమతులు ఇచ్చామని నీటిపారుదల ఈఈ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన చేశారు. చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల పనులకు దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి, రాంభోజీగూడెం వాగుల్లో నిర్మించిన చెక్‌డ్యాముల్లో పేరుకుపోయిన ఇసుకను తీసేందుకు గత ప్రభుత్వంలోనే అనుమతులు ఇచ్చారని తెలిపారు. వర్షాకాలంలో ఇసుక తరలించలేకపోయామని, ఇదే జీవో ఆధారంగా ప్రస్తుతం తరలించేందుకు అనుమతులు ఇచ్చామని ప్రవీణ్ వెల్లడించారు. అక్రమాలను తావు లేకుండా జీపీఎస్ పద్ధతిలో ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం జరగదని ఆయన పేర్కొన్నారు.

గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అసౌకర్యం లేకుండా చర్యలు
- అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, జూన్ 7 : గ్రూపు-1 ప్రిలిమినరి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రెయినర్స్‌కు ఆయన శిక్షణ ఇచ్చారు. పింకేశ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 9న టీజీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 14 పరీక్ష కేంద్రాలకు మొత్తం 3,697 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు. పరీక్ష ప్రారంభ సమయానికన్నా గంట ముందు నుంచే అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష సమయం 10 గంటల తర్వాత అభ్యర్థులు ఎవరినీ కేంద్రాల్లోకి అనుమతించవద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఒక గదిలో 24 మంది అభ్యర్థులు పరీక్ష రాసే విధంగా నిబంధనలు ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే స్త్రీ, పురుష అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయడానికి చర్యలు తీసుకోవాలని పింకేశ్‌కుమార్ సూచించారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల తనిఖీ..

పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 3 నుంచి 5 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని పింకేశ్‌కుమార్ సూచించారు. ఐడెంటిఫికేషన్ అధికారులు ఐడీ కార్డులతో విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం లోపల చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప మిగతా ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకు రావడానికి అనుమతి లేదన్నారు. అభ్యర్థులతో పాటు ఇతరులు ఎవరు కూడా పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావొద్దన్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత నుంచి పూర్తయ్యే వరకు అభ్యర్థులను బయటకు పంపించడానికి కూడా ఎలాంటి అనుమతి లేదని సూచించారు. అభ్యర్థులు పరీక్ష హాల్‌ను వదిలి వెళ్లే ముందుతమ ఓఎంఆర్ జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అప్పగించాలని తెలిపారు. పరీక్ష జరుగుతున్న సమయంలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ అటెండెన్స్ క్యాప్చర్ చేసే వరకు పరీక్ష కేంద్రాన్ని వదలి బయటకు వెళ్లడానికి వీలులేదన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేయరని ఆయన పేర్కొన్నారు. చేతులకు మెహందీ, టాటూలు లేకుండా చూసుకుంటే బయోమెట్రిక్ సమయంలో వేలి ముద్రలు స్కాన్ చేయడానికి ఇబ్బంది ఏర్పడదని సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంలో ఏవైనా సందేహాలు ఏర్పడితే హెల్ప్‌లైన్ నంబర్ 9866011608లో సంప్రదించాలని పింకేశ్‌కుమార్ తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటరు ఐడీ కార్డు, ఇతర గుర్తింపు పొందిన ధృవీకరణ పత్రాలను కూడా పరీక్ష కేంద్రానికి తీసుకురావాలన్నారు. బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నును పరీక్ష రాయడం కోసం తీసుకెళ్లాని సూచించారు. ఒకవేళ హాల్ టికెట్‌లో అభ్యర్థి ఫొటో సరిగా ముద్రణ కాకపోయినా లేదా కనిపించకపోయినా గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి చివరగా చదివిన విద్యా సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలను అండర్ టేకింగ్ ఫారమ్‌తో టీజీ.పీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉన్న ఫార్మాట్‌తో పాటుగా పరీక్ష కేంద్రానికి తీసుకురావాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మంచినీరు, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్డీవో మొగులప్ప పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌కు చేరిన ప్రశ్న పత్రాలు

గ్రూపు-1 ప్రిలిమినరి పరీక్ష రెండు సెట్ల ప్రశ్న పత్రాలను శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చారు. ప్రత్యేక కంటెయినర్స్‌లో వచ్చిన ప్రశ్న పత్రాలను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, ఏసీపీ అంకిత్‌కుమార్ సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చారు. ఈ సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు కల్పించడంతో పాటు వీడియో చిత్రీకరించారు. ఇక్కడి నుంచి జిల్లాలోని 14 పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాలను తరలించనున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రవీందర్, డీఈవో కే రాము, ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్మెట, జూన్ 7 : మండల కేంద్రంలోని 132/33 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం నర్మెట, తరిగొప్పుల మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ మేరకు రఘునాథపల్లి ఏడీఈ మనోహర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సబ్‌స్టేషన్లలో మరమ్మతులతో శనివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ట్రాన్స్‌కో అత్యవసర మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 132 కేవీ బచ్చన్నపేట, నర్మెట పరిధిలోని బచ్చన్నపేట, నర్మెట, వెల్దండ, హన్మంతాపూర్, మేకలగట్టు, తరిగొప్పుల, అబ్దుల్‌నాగారం, అంకుషాపూర్, బొంతగట్టునాగారం, ఆలింపూర్, లక్ష్మాపూర్, బచ్చన్నపేట, రామచంద్రాపూర్, పడమటికేశ్వాపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని రాజ్‌కుమార్ తెలిపారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని నాలుగు సబ్‌స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా వీటి పరధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవరుప్పుల, చినమడూరు, నీర్మాల, పెదతండా సబ్‌స్టేషన్‌లో మెయింటనెన్స్ పనులు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయ న కోరారు.

లారీ అగ్నికి ఆహుతి..

కరీమాబాద్, జూన్ 7: అదుపు తప్పిన లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని మంటల్లో పూర్తిగా కాలిపోయింది. శుక్రవారం హనుమకొండ నుంచి వరంగల్‌లోని నాయుడు పెట్రోల్ పంపు వైపు వస్తున్న లారీ ఖిలావరంగల్ మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు రాగానే అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో మంటలు చెలరేగి లారీ కాలిపోయింది. డ్రైవర్, క్లీనర్ కిందకు దూకడంతో ప్రాణనష్టం జరుగలేదు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

రిజర్వాయర్ల పేర యథేచ్ఛగా ఇసుక తరలింపు

- అడుగంటనున్న భూగర్భ జలాలు
- అనుమతులు రద్దు చేయాలంటున్న రైతులు

వాగులోని ఇసుకను ట్రాక్టర్‌లో నింపుతున్న ప్రొక్లెయిన్

దేవరుప్పుల, జూన్ 7: మండలంలోని రాంభోజీగూడెం వాగు నుంచి పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్‌కు ఇసుక తరలింపు పనులు శుక్రవారం ప్రారంభించారు. రిజర్వాయర్ పనులకు ఈ వాగు నుంచి 5 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించేలా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అనుమతులిచ్చారు. దీంతో ప్రొక్లెయిన్‌తో వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్లలో నింపు తూ తరలిస్తున్నారు. పెద్ద మొత్తంలో ఇసుకను తరలిస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటి సాగునీటి సమస్య నెలకొంటుందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా చెక్‌డ్యాములు ఇసుకతో నిండినందున దీనిని తోడితే వర్షాకాలంలో నీటి నిల్వ పెరుగుతుందనే ఉద్దేశంతోనే ఇసుక తరలింపునకు అనుమతులు ఇచ్చామని జనగామ ఆర్డీవో కొమురయ్య చెబుతున్నారు. ఇసుక తరలింపులో అక్రమాలు జరగకుండా సదరు ట్రాక్టర్లకు జీపీఎస్ పెట్టామని కాంట్రాక్టర్ తెలిపారు. కాగా మండంలలోని గొల్లపల్లి వాగు నుంచి పాలకుర్తి రిజర్వాయర్‌కు, రాంభోజీగూడెం వాగు నుంచి చెన్నూరు రిజర్వాయర్‌కు ఇసుక తరలించేందుకు జిల్లా కలెక్టర్ అనుమతులు ఇవ్వడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక తరలింపును రద్దు చేయాలి

రాంభోజీగూడెం, గొల్లపల్లి వాగు నుంచి ఇసుక తరలింపు అనుమతులు రద్దు చేయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని స్థానిక రైతులు కోరుతున్నారు. గతంలో అనేక సార్లు అనుమతులిచ్చినా అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులతో మాట్లాడి రద్దు చేయించారని గుర్తు చేస్తున్నారు. చెక్‌డ్యాముల నిర్మాణంతో ఇప్పుడిప్పుడే వాగు పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి, ఏటా రెండు పంటలు పండుతున్నాయని పేర్కొంటున్నారు.

వరంగల్ ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే కడియం, ఎంపీ కావ్యకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

చిల్పూరు, జూన్ 7 : వరంగల్ ఎంపీగా గెలుపొందిన కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని కడియం నివాసంలో చిల్పూరు ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి తీగల మహేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మారెపల్లి లాలితాదేవిశ్యామ్‌కుమార్‌రెడ్డి, తాళ్లపల్లి ఉమా-సమ్మయ్య, నాయకులు మామిడాల యాదవరెడ్డి, తాళ్లపల్లి సంపత్, భిక్షపతి, సమ్మయ్య, ఇల్లందుల విజయ్, సతీశ్, శ్యామ్, యాకరాజు, గడ్డమీద్ది వెంకటస్వామి, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం: వరంగల్ ఎంపీగా ఎన్నికైన కడియం కావ్యతోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండలంలోని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కలిశారు. హనుమకొండలోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేలు సహకారం అం దించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మల్గ శ్రీశైలం, నాయకులు కేమిడి సాయిమల్లయ్య, కారంపురి చంద్రయ్య, నీలం భిక్షపతి, గవ్వల మల్లేశం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

'బడిబాట'లో మండల అధికారులు

మర్రితండాలో నిర్వహించిన బడిబాటలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

జనగామ మండలం శామీర్‌పేటలో మాట్లాడుతున్న ఎంపీపీ మేకల కళింగరాజు, ఉపాధ్యాయులు

లింగాలఘనపురం, జూన్ 7 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను చేర్పించాలని ఎంపీడీవో జలేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మర్రితండాలో శుక్రవారం నిర్వహించిన 'జయశంకర్ బడిబాట'లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివి, శిక్షణ పొందిన ఉపాధ్యాయలచే బోధన జరుగుతుందన్నారు. ఆయా సబ్జెక్టులకు తగినట్లు ఉపాధ్యాయులుంటారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఇస్తున్నందున తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ విష్ణుమూరి, ఉపాధ్యాయులు నర్సింహులు, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, ఖాసీం, నరసింహరావు, సైదులు, ఉమాదేవి పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : ప్రభుత్వ పాఠశాలల్లోనే మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందుతాయని ప్రధానోపాధ్యాయుడు వెంకన్న తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కడవెండిలో చిన్నారుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించడంతోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాఠాలు బోధిస్తారని వెంకన్న తెలిపారు. పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తే అత్యధిక ఫీజులతో ఆర్థికంగా భారం ఉంటుందన్నారు. గత విద్యాసంవత్సరంలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, ఇందిర, మాల్యానాయక్, శ్రీనివాస్, గిరిబాబు, సునీత పాల్గొన్నారు.

కడవెండిలో తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

జనగామ రూరల్‌లో..

జనగామరూరల్ : ప్రభుత్వ విద్యాలయాల్లోనే మెరుగైన బోధన ఉంటుందని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. అందుకే తల్లితండ్రులు తమ పిల్లలను సర్కారు స్కూళ్లకు పంపాలని కోరారు. శుక్రవారం మండలంలోని శామీర్‌పేటలో బడిబాట నిర్వహించగా ఆయన మాట్లాడారు. బడి ఈడు పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్టు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుధీర్‌రెడ్డి, ఆమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొలిపాక మమత, ఉపాధ్యాయులు ఫాతిమామేరీ, నహీదా, భాను, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, ప్రేమలత, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

11న జనగామలో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, జూన్ 7 : ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 11న ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్ ఉమారాణి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ ఎస్ బ్యాంకు సంస్థలో సీనియర్ ఆఫీసర్ పోస్టులు 50 ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ అర్హతతో పాటు 27 నుంచి 30 ఏళ్లలోపు వయసున్న అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రతినెలా రూ.25 వేల వేతనం అందిస్తారని ఆమె వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్డుమార్గంలోని ఏకశిల ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో జరిగే జాబ్ మేళాకు బయోడేటా, సంబంధిత విద్యార్హత ఒరిజినల్స్, జిరాక్స్ సర్టిఫికెట్లు, కలర్ పాస్ ఫొటోలతో హాజరుకావాలని ఉమారాణి సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి రవిరాథోడ్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

పాలకుర్తి, జూన్ 7: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. రవిరాథోడ్ మాట్లాడుతూ.గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతోపాటు దోమల వివారణకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు వివరించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. కలుషితమైన నీటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్లు స్పూర్తి, స్పందన, సీహెచ్‌వో రమణమ్మ,హెచ్ఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు

బచ్చన్నపేట, జూన్ 7 : భువనగిరి ఎంపీగా గెలిచిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పడమటికేశ్వాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేశ్ మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎంపీని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో భువనగిరి పార్లమెంట్